WOMENS INITITIATIVES

EUROPEAN COMMISSION

www.eeas.europa.eu/delegations/india

VIJAY FOUNDATION TRUST

www.aartiforgirls.org

# వివక్షణా రహిత కేంద్రాలు (ఓఆర్సీ)

## భయమెందుకు?

మీకోసం

## మేమున్నాం!

- పోలీస్ & జిల్లా యంత్రాంగం

# అభయ

మహిళా / మానవ హక్కుల పరిరక్షకులు


**ఉమెన్స్ ఇనిషియేటివ్స్ (WINS)**

6-8-938, యన్.జి.ఓ.కాలనీ, కే.టి.రోడ్డు,

తిరుపతి-517507. చిత్తూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్

**ఆర్తి ఫర్ గర్ల్స్ (VFT)**

ఆర్తి విలేజ్, పాలకొండ దగ్గర, ఔటర్ రింగ్ రోడ్డు,

కడప-516004. వైయస్సార్ జిల్లా. ఆంధ్రప్రదేశ్

@abhayaeu

www.facebook.com/AartiHome/

# FOREWORD

*Dear All !*

As we embark upon our second EU-funded project I would like to take you through the journey we have made, right from where we started nearly 30 years back. What has guided us all along was the belief that every girl and woman should be an "Abhaya", she who can live fearlessly, for it is only in the **absence of fear that the human spirit can thrive**.



Aarti Home started when we found an abandoned infant and took her in. Eventually we found it was a regular feature and that these babies were always female. Aarti Home has been a place of shelter for hundreds of girls over the years, **a place where they can grow their wings and soar high**.

Aarti School started as a stop-gap arrangement for the abandoned children who arrived in the shelter. It eventually grew into a regular school and now produces excellent results every year in the Class X exams.

We observed that mothers were being forced to give their girl babies up, they had no say in the matter. We sought to empower them by educating them about their rights and by helping them become independent economically. This was how Lalitha Cooperative was born, and along with it a host of programs designed to teach women employability skills.

Education and skills training are powerful catalysts for throwing off the shackles of financial dependence.

We realized that if we wanted to permanently eradicate gender discrimination we would need to bring about a radical transformation in how people thought and address deep-seated beliefs. We ran many community-based projects at grass-root levels and eventually the EU-funded project **MANABIDDA**, which means "**our child**", the idea being that a child is a child irrespective of gender. We conducted hundreds of village meetings to sensitize people. Along with training programs and

counseling sessions we ran leadership development workshops where we identified and helped create champions of the cause in the community. They further spread what had they learnt and it all started to cascade into a movement. The women were beginning to acquire a voice.

Women challenging the existing norms upset the social order that rested on total male dominance. Their efforts are met with extreme hostility and they face much more than just smear campaigns and ostracizing. They are vulnerable to physical and sexual violence and even death threats, intensified due to their gender. The human rights defenders themselves need defending.

Thus was born the **ABHAYA** project, our second EU-funded venture. It aims to provide physical, social and psychological support and encouragement for women human rights defenders across Kadapa and Chittoor districts. It will give active support and facilitate the creation and strengthening of coalitions of women human rights defenders, for ***within unity lies strength.*** The project will offer safety and security to the women through physical safe houses where they will also get medical and legal help. We will create six Open Resource Centres to provide a scaffold for these coalitions and for networking with others in the region and outside. We will facilitate leadership workshops with a strong focus on rights and police procedure awareness for the mobilized coalitions so that they have the skills to protect the human rights victims and themselves. By involving college-going youth we hope to make the network stronger. We will extend the women's phoneline to a wider area so there is a port of call when help is needed. We will increase lobbying and advocacy efforts to fill gaps in the existing legal and policy framework, as well as build partnerships with government to facilitate better implementation of laws. We will harness the power of both traditional and online media to generate greater discussion about the issue of freedom and support of human rights defenders, because ultimately **change has to come from within**.

**She who dares, flies. We hope to be the wind beneath her wings.**

P. V. Sandhya

***Smt. P.V. Sandhya***
*Founder & President*
*Vijay Foundation Trust, Kadapa.*

# ఆర్తి ఫర్ గర్ల్స్ (VFT)

ఆర్తి–విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్ అనునది రిజిస్టర్డ్ (నాట్ ఫర్ ప్రాఫిట్) స్వచ్ఛంద సేవా సంస్థ. ఈ సంస్థ 1992లో శ్రీమతి పుచ్చలపల్లి సంధ్య గారిచే స్థాపించబడినది. ఈ సంస్థ సమాజంలో తల్లిదండ్రుల సంరక్షణకు నోచుకోని పిల్లలు మరియు వదిలివేయబడిన పిల్లల సంరక్షణ కొరకు స్థాపించబడినది. ఈ సంస్థ మొదటగా ఐదు మంది పిల్లలతో ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు దాదాపు వందకు పైగా బాలబాలికలు ఉన్నారు. కొంత మంది పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడి ఉన్నారు.

ఈ సంస్థ ఆధ్వర్యంలో ఛైల్డ్ హెల్ప్‌లైన్ సెంటర్ 1098 (జిల్లా నోడల్ ఆర్గనైజేషన్) ద్వారా బాల్య వివాహాలను నిలిపివేయడము మరియు బాల కార్మికులను రక్షించడం జరుగుతుంది. అలాగే ఈ సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న లలిత ఉమెన్స్ కోఆపరేటివ్ ద్వారా బాధిత మహిళలకు స్వయం ఉపాధి (టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సుల ద్వారా) కల్పించడం మరియు ఉన్నత విద్యను అభ్యసించుటకు బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందజేయడం జరుగుతున్నది.

కడప జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న కారణంగా **ఆర్తి–విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్** 2015 - 2017 వరకు యూరోపియన్ యూనియన్ (E.U.) వారి ఆర్థిక సహకారంతో **'మనబిడ్డ'** కార్యక్రమం **బేటీ బచావో–బేటీ పఢావో** ప్రోగ్రామ్ తో కలుపుకొని ప్రజల మరియు జిల్లా అధికారుల సహకారంతో బాలికల నిష్పత్తి గత 3 సం॥లలో గణణీయంగా పెరుగుటకు తోడ్పడింది.

# ఉమెన్స్ ఇనిషియేటివ్స్ (WINS)

**ఉమెన్స్ ఇనిషియేటివ్స్ (విన్స్)** సంస్థ మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణ మరియు సాధికారత ధ్యేయంగా శ్రీమతి మీరా రాఘవేంద్ర గారి చేత 1994లో చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో స్థాపించబడింది. చిత్తూరు జిల్లాలో మొట్టమొదటి సారిగా హెచ్.ఐ.వి సమస్యను ఒక ఆరోగ్య సమస్యగా మాత్రమే గాక ఒక సామాజిక సమస్యగా గుర్తించి సమాజాన్ని జాగృతపరచి, వివక్షతను రూపుమాపడం కొరకు మరియు లైంగికత, జెండర్ సమానత్వం కొరకు విశేష కృషి చేసినది.

సమాజం చేత చిన్నచూపుకు గురిఅవుతూ లైంగిక వృత్తిలో వున్న మహిళలు, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్స్‌పై జరుగుతున్న హక్కుల ఉల్లంఘనను ఎత్తి చూపడంలో చురుకైన పాత్ర పోషించింది. మహిళలపై జరిగే హింసలపై పోలీసు శాఖవారికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారిపై జరిగే హింసను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషించింది. అలాగే హెచ్ఐవి ప్రభావిత పిల్లలకు పౌష్టికాహారం అందించడం, బాలల హక్కుల సంరక్షణలో భాగంగా వారి నైపుణ్యాలు మెరుగుపరచడం వంటి విధానాల రూపకల్పనలో బాలల హక్కుల సంరక్షణ జాతీయ కమీషన్‌తో కలిసి పనిచేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా E.U. సహకారంతో కమ్యూనిటీ వారితోనే హెచ్ఐవి కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్లను నిర్వహించింది. మరియు కౌన్సిలింగ్ యొక్క అవసరాన్ని గుర్తించి 'పైలట్ కౌన్సిలింగ్ అండ్ కేర్ సెంటర్' కూడా విన్స్ నిర్వహణలోనే జరిగింది.

అణగారిన వర్గాల మహిళలపై జరుగుతున్న హింసలపై న్యాయపోరాటంలో జాతీయ స్థాయిలో భాగస్వామ్యం వహించి 'సీడా' వంటి అంతర్జాతీయ వేదికలలో వీరిపై జరుగుతున్న హక్కుల ఉల్లంఘనకు ఎత్తిచూపడంలో సమర్థవంతమైన పాత్ర పోషించింది. ఇలా క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో మహిళల, పిల్లల హక్కుల పరిరక్షణలో మరియు జెండర్ సమానత్వం, సెక్సువాలిటీ గురించి విన్స్ నిరంతర కృషి చేస్తూనే ఉన్నది.

# విషయ సూచిక


| **విషయం** | **పేజి నెం.** |
|---|---|
| అభయ ప్రాజెక్టు అవగాహన పటం | 1 |
| సంకీర్ణ గ్రూపులు (Coalition Groups) | 4 |
| సపోర్టు గ్రూపులు (Support Groups) | 6 |
| కళాశాల సహాయ గ్రూపులు (College Support Groups) | 7 |
| లాబియింగ్ & అడ్వకసీ | 9 |
| ఓపెన్ రీసోర్స్ సెంటర్ (ORC) | 10 |
| సురక్షిత గృహం (Safe House) | 13 |
| మన 30 కనీస మానవ హక్కులు | 14 |
| కార్యక్రమ రేఖాచిత్రము | 17 |

### సంకీర్ణములు
ఆపదలో ఉన్న w/HRD లకు మొదటి సంపర్క స్థలము

- ♦ w/HRDలను ఒకచోట చేర్చి వారిలో సామర్థ్యమును పెంపొందించుట
- ♦ వారు పాటించిన మంచి పద్ధతులను పంచుకొనుచూ దానిద్వారా ఒక బలమైన నెట్‌వర్క్‌ను స్థాపించుట
- ♦ w/HRD సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వాటికి ఒక నిర్మాణాత్మకమైన పరిష్కారాన్ని కనుగొనుట
- ♦ స్థానిక (కమ్యూనిటిల మధ్య) సూక్ష్మస్థాయిలో పని చేయుట

### సపోర్టు గ్రూపులు

- ♦ మండల స్థాయిలో ప్రభుత్వ అధికారులు న్యాయ మరియు ఇతర వృత్తులలో నిపుణులు మరియు మీడియా నిపుణుల సహకారంతో మానవ హక్కుల ఉల్లంఘనను గుర్తించి వాటిని పరిష్కరించుట
- ♦ సపోర్టు గ్రూపు నందు స్థానిక మండల ప్రభుత్వ ఉద్యోగులు మరియు పోలీసు సభ్యత్వము ఉండటం వలన స్థానిక ప్రజలలో ఆత్మస్థైర్యంను పెంపొందించుట

### w/HRD సంకీర్ణాలు కలుసుకొనుటకు కేంద్రము

- ♦ కోఆర్డినేటర్ మరియు అడ్వకసీ మేనేజర్‌ల సభ్యత్వంతో కోఆర్డినేషన్ కమిటీ స్థాపన
- ♦ పోలీసు మరియు న్యాయశాఖల సమన్వయములో మెరుగైన చట్ట ఆచరణ
- ♦ ప్రాసెస్ మ్యాప్ ఉపయోగించి w/HRD కి మార్గదర్శకత్వం.
- ♦ చట్టాలను మెరుగుగా అమలు పరుచుటకై వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం

### సురక్షిత

- ♦ ప్రాణ భయము మరియు ఇతర సమస్యలు ఎదురుకానున్న పరిరక్షకురాళ్ళకు సురక్షిత గృ
- ♦ తీవ్రమైన భౌతిక, మానసిక హింసలకు గురౌతున్న పరిరక్షకురాళ్ళకు న్యాయపరమైన సల

### అడ్వకసీ గ్రూపులు

♦ న్యాయశాస్త్ర విద్యార్థుల గ్రూపును స్థాపించి వారి సహాయంతో చట్టాన్ని అమలు పరుచుటలో వున్న లొసుగులను గుర్తించుట.

♦ పోలీసు, జిల్లా పాలన యంత్రాంగము, స్త్రీల మరియు పిల్లల సంరక్షణ కొరకు స్థాపించబడిన ప్రత్యేక సెల్, న్యాయశాఖ మరియు ఇతర శాఖలతో కలిసి మహిళా హక్కులకు సంబంధించిన మౌళిక వాస్తవాలను గుర్తించుట

♦ లీగల్ కౌన్సిలర్ల సహాయంతో చట్టాల ఆచరణకు సంబంధించిన ప్రాసెస్ మ్యాప్‌ను తయారు చేయుట

### ఓపెన్ రీసోర్స్ సెంటర్

♦ వివక్షణా రహిత కేంద్రాలు

♦ స్థానిక జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానాన్ని పంచు సమాచార సేకరణ కేంద్రాలు

♦ మానసిక కౌన్సిలింగ్ కేంద్రాలు

♦ మానవ హక్కుల అడ్వకసీపై బహిరంగ చర్చ జరుపుటకై వేదిక

### కాలేజి విద్యార్థుల సంకీర్ణము

♦ వీరు భావి w/HRD లు

♦ 'నేను స్త్రీవాదిని' ప్రచారం ద్వారా 480 కళాశాలల్లో సున్నితపరచడం

♦ ORC లను సందర్శించుట ద్వారా ప్రచార గ్రూపులలో సభ్యత్వం

♦ w/HRD పై పుస్తకాలు మరియు APP ద్వారా చట్టంపై అవగాహన.

### గృహం

హంలో రక్షణ మరియు తాత్కాలిక బసతో పాటు మరియు ఇతర మౌళిక సదుపాయాలు హాలు మరియు మానసిక కౌన్సిలింగ్ ఇవ్వడం. ఇది ఒక మానవతా స్పందన

# అభయ ప్రాజెక్టు

కడప మరియు చిత్తూరు జిల్లాల్లో మహిళా మానవ హక్కుల పరిరక్షణ కొరకు జనవరి 2018లో జిల్లాల్లో **అభయ** అనే కార్యక్రమాన్ని యూరోపియన్ యూనియన్ వారి ఆర్థిక సహాయంతో ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమమం 'విన్స్' ఉమెన్ ఇనిషియేటివ్స్, తిరుపతి వారి భాగస్వామ్యంలో చేపట్టడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం మహిళ / మానవ హక్కుల పరిరక్షకుల కొరకు పని చేస్తుంది. మహిళలకు వారి హక్కులను కాపాడుకోవడానికి వారి హక్కులను వారికి తెలియజేసి, సమాజంలో మహిళలు పడుతున్న ఇబ్బందుల నుండి తమను తాము కాపాడుకొని, ఇతర మహిళలు కూడా సమస్యలకు గురవుతున్నప్పుడు వారి హక్కుల కోసం పోరాటం చేసే ధైర్యం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలలోని 6 మండలాల్లో (కడప, చిత్తూరు) ఓపెన్ రీసోర్స్ సెంటర్ (ORC) లను ప్రారంభించి, మహిళల హక్కుల కోసం పోరాడే వారిని సంకీర్ణ గ్రూపులు (Coalition) మరియు సహాయ గ్రూపులు (Support Group) ద్వారా కలుపుకొని, వైద్య, ఆరోగ్య, న్యాయ, పోలీసు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గార్ల మార్గదర్శకత్వంలో నడుపబడుతుంది.

**ఈ కార్యక్రమం ద్వారా మహిళలను చైతన్య పరచడం జరుగుతుంది :**

- ఓపెన్ రీసోర్స్ సెంటర్‌లలో మహిళలకు తమ హక్కులను తెలపడం.
- మహిళలకు చట్టాలపై అవగాహన & నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇవ్వడం.
- మహిళలకు కంప్యూటర్ శిక్షణ మరియు లైబ్రరీ సదుపాయం కల్పించడం
- పరిరక్షకులకు న్యాయవాదులచే సలహాలు ఇప్పించడం

# సంకీర్ణ గ్రూపులు (Coalition Groups)

యూరోపియన్ యూనియన్ ఆర్థిక సహకారంతో పని చేస్తున్న ఈ అభయ ప్రాజెక్టు సామూహిక ప్రయోజనం కొరకు పని చేయు వ్యక్తుల సముదాయం మరియు కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి సంకీర్ణ గ్రూపులుగా ఏర్పరచబడుతుంది. ఈ గ్రూపులు ఇతరుల మానవ హక్కుల పరిరక్షణ కొరకు పని చేస్తాయి. మానవ హక్కులను కాపాడే పరిరక్షకులు కలిసి పని చేయడం వలన బలమైన సామాజిక సంకీర్ణం ఏర్పడుతుంది. ఒంటరిగా పని చేసే సంస్థ లేక వ్యక్తి కంటే ఈ సంకీర్ణం ఎక్కువ ప్రభావాన్ని కలిగిస్తుంది. బలమైన సంకీర్ణములు ఏర్పరచడం వలన సభ్యుల సంఖ్యలో వృద్ధి మరియు అధిక వనరులు అందుబాటులో రాగలవు.

కడప మరియు చిత్తూరు జిల్లాల్లో అభయ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగింది. ఈ రెండు జిల్లాలు కలిపి 117 మండల్లాలో (కడపలో 51 మండలాలు మరియు చిత్తూరులో 66 మండలాలు) ప్రతి మండలానికి ఒకటి చొప్పున సంకీర్ణ గ్రూపులు ఏర్పరచడం జరుగుతుంది.

<u>సంకీర్ణ సభ్యులుగా:</u>

1. ఆశా
2. ఎ.ఎన్.ఎమ్.
3. అంగన్‌వాడీ
4. స్కూల్ హెడ్‌మాస్టర్
5. డ్వాక్రా సభ్యురాలు
6. మనబిడ్డ ప్రాజెక్టులో ఉపాది/నాయకత్వంలో శిక్షణ పొందిన మహిళ
7. మనబిడ్డ ప్రాజెక్టు కౌన్సిలర్
8. మహిళా పోలీసు వాలంటీరు
9. విలేఖరి

10. మతపెద్ద / సామాజిక నాయకుడు

11. విద్యార్థి సంఘ నాయకులు

12. న్యాయవాది

13. వక్తలు (మహిళలు / పురుషులు)

- సంకీర్ణ సభలు ప్రతి మండలంలో నెలకొకసారి జరుగుతాయి.

- ఏ సంకీర్ణ సభ్యుడైన అత్యవసర పరిస్థితులలో సమావేశానికి పిలుపునివ్వవచ్చు.

- ఈ సంకీర్ణ గ్రూపు సమావేశాలకు ప్రభుత్వశాఖల నుండి యం.ఆర్.ఓ. / యం.డి.ఓ. / సి.ఐ. హాజరుకావడం జరుగుతుంది.

- ఓ.ఆర్.సి సెంటర్‌లో ప్రతి మూడు నెలలకొకసారి 6 సంకీర్ణ గ్రూపుల నుండి 20 మంది సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇలా చేయడం వలన ఒక గ్రూపు సభ్యులు మరో గ్రూపు సభ్యులతో వారివారి జ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను పంచుకోవడం జరుగుతుంది.

- మహిళా మానవహక్కుల పరిరక్షకులకు ప్రప్రథమంగా సంప్రదించడానికి సంకీర్ణ గ్రూపులు అందుబాటులో ఉంటాయి.

- సంకీర్ణ సభ్యులకు ఓఆర్సీ (ORC) సెంటర్‌లలో వారికి ఉపయోగపడే శిక్షణా తరగతులు ఇవ్వడం జరుగుతుంది. వాటిద్వారా పరిరక్షకుల సమస్యలను ఎదుర్కొనడంలో తోడ్పడడం జరుగుతుంది.

- సంకీర్ణ పరిరక్షకుల సమస్యలను ఓఆర్సీ సెంటర్లలో చర్చించడం జరుగుతుంది. • ఆ సమస్యను పరిష్కరించడంలో మరింత సహాయం కావలసినప్పుడు సపోర్టు గ్రూపుకు ఓఆర్సీ సెంటర్ ద్వారా తరలించడం జరుగుతుంది.

- ఒక సమస్యను ఎలా పరిష్కరించుకోవాలి, ఎలా ఎదుర్కోవాలి లాంటి సూచనలు ఒక ఫ్లోచార్ట్ రూపంలో వివరంగా మరియు పుస్తక రూపంలో సంకీర్ణ సభ్యులు మరియు పరిరక్షకులకు ఇవ్వడం జరుగుతుంది.

# సపోర్టు గ్రూపులు (Support Groups)

ప్రతి మండలంలో ఏర్పర్చబడిన సంకీర్ణ గ్రూపులు ఏ మాత్రం ఒంటరిగా ఉండవు. ఎందుకనగా ఇంతకు మునుపే ఏర్పర్చబడిన సహాయ గ్రూపులు ఈ సంకీర్ణ గ్రూపులకు మద్దత్తుగా ఉంటాయి. ఈ సహాయ గ్రూపులు మరింత బలంగా వుండుటకు మరి కొందరు ఈ సహాయ గ్రూపులలో చేర్చబడతారు. ఎందుకనగా మహిళా మానవహక్కుల పరిరక్షకులకు / సంకీర్ణ సమూహాలకు ఏమైనా కఠినమైన సమస్య ఎదురయినప్పుడు వారు ఒంటరిగా పోరాడకుండా వారికి మరింత ధైర్యం ఈ సహాయ గ్రూపుల ద్వారా లభిస్తుంది.

<u>సహాయ గ్రూపులోని సభ్యులుగా</u>

1. మండల రెవెన్యూ అధికారి
2. మండలం అభివృద్ధి అధికారి
3. మండల విద్యాశాఖాధికారి
4. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు
5. ఇ.ఓ.
6. మెడికల్ ఆఫీసర్
7. యస్.ఐ. / సి.ఐ.
8. రిపోర్టర్ / విలేకరులు
9. మతపెద్దలు
10. మనబిడ్డలో శిక్షణ పొందినవారు (ఉద్యోగ ఉపాధి & నాయకత్వ లక్షణాలలో)
11. సమాజంలో పలుకుబడి ఉన్న నాయకులు
12. వ్యవసాయాధికారి
13. ఎ.ఓ. (హౌసింగ్)

**సమావేశాలు**

సహాయ గ్రూప్ సభ్యులు వారు విధులు నిర్వర్తించే మండలంలో ప్రతి నెల జరిగే సమావేశాలకు అహ్వానించబడుతారు.

- ఈ సహాయ గ్రూపులోని ఒకరిని ప్రతినెలా నిర్వహించు సంకీర్ణ గ్రూప్‌ల సమావేశాలకు ఆహ్వానించబడుతారు.
- సమావేశంలో చర్చించిన మీటింగ్ మినిట్స్‌ను కౌన్సిలర్ వ్రాయడం జరుగుతుంది.
- ఈ సహాయ గ్రూప్ సభ్యులు ఓపెన్ రీసోర్స్ సెంటర్‌కు ఆహ్వానించబడుతారు.

**కార్యక్రమాలు**

- ప్రతి నెలా జరిగే సంకీర్ణ గ్రూప్ సమావేశాల్లో ఎదురైన / చర్చించిన సమస్యలను ప్రతి నెల నిర్వహించబడే సహాయ గ్రూప్ సమావేశాలలో గ్రూప్ సభ్యుల ద్వారా స్వీకరించబడుతాయి.
- ఈ సపోర్టు గ్రూపు సభ్యులు చాలా వరకు ప్రభుత్వ అధికారులు వుండడం వలన సమస్య పరిష్కరణ నిజాయితిగా / యథార్థంగా వుంటుంది.
- ఒక వేళ మహిళా పరిరరక్షకుల సమస్య మరింత జఠిలంగా ఉండి పరిష్కారంలో సమయం తీసుకుంటున్నప్పుడు ఆ మహిళా పరిరక్షకురాలిని ఒపెన్ రీసోర్స్ సెంటర్ ద్వారా సురక్షిత గృహానికి తరలించడం జరుగుతుంది.

# కళాశాలల సహాయక గ్రూపులు
# (College Support Groups)

ప్రస్తుత సమాజంలో 21 సం॥ల కంటే తక్కువ వయస్సు ఉన్న యువత వివిధ కళాశాలల్లో మరియు విశ్వవిద్యాలయాల్లో అనేక రకమైన కోర్సులు చదువుతున్నారు. ఈ యువత గ్రూపుకు మహిళ మానవ హక్కుల గురించి అవగాహన కల్పించవలసిన ప్రాముఖ్యత ఎంతో ఉంది. ఈ అవగాహన వలన మహిళా మానవ హక్కుల పట్ల సమాజ వైఖరిలో

మార్పు వస్తుంది. స్మార్ట్ ఫోన్‌లు మరియు ఇంటర్నెట్ వాడకంలో ఈ యువత సాంకేతిక సామర్థ్యం కలిగి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా పాల్గొనుచున్నారు. కళాశాలల్లో సపోర్టు గ్రూపులు ఏర్పరచి, వాటి ద్వారా మహిళా మనవ హక్కుల పరిరక్షకుల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాన్ని కనుగొనుడం అభయ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**ఈ ఉద్దేశ్యములను సాధించుటకు**

- కడప మరియు చిత్తూరు జిల్లాల్లోని 480 కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సుల ఏర్పాటు
- ప్రతి కాలేజిలో 25 మంది విద్యార్థులను స్వచ్ఛంద కార్యకర్తలుగా నమోదు చేయుట.
- ప్రముఖ వక్తలచే మానవహక్కుల గురించి ఉపదేశాలు ఇప్పించడం.
- పుస్తకాల ద్వారా మహిళా పరిరక్షకులకు శిక్షణ ఇవ్వడం, చట్టాలపై అవగాహన.
- మహిళా మానవ హక్కుల పరిరక్షకుల కొరకు తయారు చేయబడిన 'యాప్' గురించి తెలియపరచడం.
- విద్యార్థుల సంఘ నాయకులను కలుసుకొని వారి ద్వారా విద్యార్థుల మధ్యకు సమాచారాన్ని తీసుకెళ్ళడం.
- వినూత్న ప్రచారాల ద్వారా సమాచారాన్ని మరింతగా వ్యాపింప చేయడం.
- ఈ యువతరానికి వాట్స్అప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ మరియు ప్రింట్రెస్ట్ ఖాతాలను సృష్టించి ఆన్‌లైన్ సహాయం అందించడం.
- ఓపెన్ రీసోర్స్ సెంటర్లను సందర్శించి బాహ్య ప్రపంచంతో పరస్పర చర్చలు మరియు సామాజిక మాధ్యమాల గ్రూప్‌లలో భాగస్వాములవుటకు ప్రణాళికలను రూపొందించడం.
- వివిధ సమస్యల పరిష్కారం కొరకు మహిళ మానవ హక్కుల పరిరక్షకులకు సహాయంగా పుస్తకాలు పంపిణీ చేయడం.
- సంకీర్ణాల ద్వారా మహిళా మానవహక్కుల పరిరక్షకుల సమస్యలను ఎదుర్కొనడానికి ప్రతి కాలేజీలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం.

• శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ప్రశ్నలు ఇవ్వడం ద్వారా మహిళా మానవ హక్కుల పరిరక్షకుల సంబంధిత విషయాలపై వారి యొక్క వైఖరి మరియు ప్రవర్తనలో మార్పులను గుర్తించడం జరుగుతుంది.

# లాబియింగ్ & అడ్వకసీ

భారతదేశంలోని మహిళలు చట్టం రక్షణ కల్పిస్తున్నప్పటికీ వారు సమాజంలో సరియైన గుర్తింపు లేక క్రింది స్థాయికే పరిమితమవుతున్నారు. చట్టంలో ఉన్న లొసుగుల వలన ఇలా జరుగుతున్నా స్వచ్ఛంద సంస్థలు మరియు సమాజంలోని పెద్దల (మహిళల హక్కుల కోసం పోరాడేవారి) ప్రేరణ ద్వారా నెమ్మదిగా స్థితిలో మార్పు వచ్చుచున్నది. చాలా వరకు మహిళలు తమపై జరుగుతున్న హింస / వేధింపులను రోజువారి జీవితంలో భాగంగా భావిస్తున్నారు. ఈ పరిస్థితులను మెరుగుపరచడానికి చట్టాన్ని అర్థం చేసుకొని అందులో ఉన్న లోపాలను గుర్తించడం అవసరం. వాటిని సరి దిద్దుటకు భావి మహిళ మానవ హక్కుల పరరక్షకులైన న్యాయశాస్త్ర విద్యార్థులను చైతన్యపరిచి చట్టంలోగల లోపాలను సరిదిద్దడం జరుగుతుంది.

<u>కార్యక్రమాలు</u>

1. కడప మరియు చిత్తూరు జిల్లాలో కలిపి నాలుగు అడ్వకసీ బృందాలను ఏర్పరచడం జరిగింది. ఒక్కొక్క బృందంలో 'లా' చేస్తున్న నలుగురు విద్యార్థులుంటారు.

2. మానవ హక్కుల చట్టం గురించి అవగాహన ఉన్న న్యాయవాది ద్వారా ఈ అడ్వకసీ గ్రూప్ చట్టం అమలు కోసం ఒక 'ప్రాసెస్ మ్యాప్' ను తయారు చేయడం జరిగింది.

3. న్యాయవాదులను మరియు చట్టాన్ని అమలుపరిచే అధికారులలో సత్సంబంధాలు ఏర్పరచడం జరుగుతుంది. తద్వారా మహిళా పరిరక్షకులు వారి యొక్క సమస్యలను పరిష్కార దిశగా తీసుకెళ్ళడం జరుగుతుంది.

4. ఓఆర్సీ నందు ప్రభుత్వ అధికారులకు, మీడియా ప్రతినిధులకు, న్యాయశాఖ, పోలీసుశాఖ వార్లతో ఒక బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది.

5. పైన వివరించిన కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుంది.

6. 'ప్రాసెస్ మ్యాప్'ను సహాయ గ్రూపులకు, స్వచ్ఛంద సంస్థలకు మరియు ఇతర మహిళా పరిరక్షకులకు ఇవ్వడం జరిగింది.

7. అభయ ప్రాజెక్టులో జరిగే బహిరంగ సభల నుంచి గ్రహించిన విషయాలను ఒక 'మిషన్ స్టేట్మెంట్' రూపంలో రూపొందించి దానిని వార్తా పత్రికల్లో ప్రచురించడం జరుగుతుంది.

8. ఓఆర్సీ కోఆర్డినేటర్స్ తో 4 సభ్యులు గల కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రూపొందింపబడిన 'ప్రాసెస్ మ్యాప్' ను ఉపయోగించి మహిళ పరిరక్షకుల సమస్యల పరిష్కారం కనుగొనడం జరుగుతుంది.

9. ప్రతి సంవత్సరం 2 సార్లు 'కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్' ల ద్వారా అడ్వకసీ మేనేజర్, ప్రాజెక్టు మేనజర్లు, ఓఆర్సీ కోఆర్డినేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

10. 'ప్రాసెస్ మ్యాప్' గురించి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ వార్తా పత్రికల్లో మరియు సాంఘీక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది.

## ఓపెన్ రీసోర్స్ సెంటర్ (ORC)

మహిళా మనవ హక్కుల పరిరక్షకురాలి భద్రత మరియు ఆమెకు సహాయంగా ఉండటకు ఏర్పరచిన ఒక కేంద్రాన్ని ఓపెన్ రీసోర్స్ సెంటర్ అంటాము. ఇక్కడ మహిళా మానవహక్కుల పరిరక్షకులకు సలహాలు మరియు సూచనలు లభిస్తాయి. ఇది మహిళా మానవ హక్కుల పరిరక్షకులు తమను తాము అర్థం చేసుకొనుటకు, తమ హక్కుల కోసం మరియు ఇతరుల హక్కుల కోసం పోరాడుటకు అనుకూలంగా ఉంటుంది. మరియు సంకీర్ణ గ్రూపు చర్చించుటకు, సమావేశమవుటకు ఈ స్థలం ఉపయోగ పడుతుంది.

- ఓపెన్ రీసోర్స్ సెంటర్ సుమారు 1000 చ.అడుగులలో ఏర్పరచబడుతుంది. బాహ్య ప్రపంచంతో తరచూ సంబంధం ఉండడం కోసం ఇంటర్నెట్ సౌలభ్యం తో కూడిన 4 కంప్యూటర్లు

ప్రతి రీసోర్స్ సెంటర్‌లో ఉంటాయి.

- అన్నీ కాలేజీలల్లో మరియు సంకీర్ణ గ్రూపులకు ఈ ఓపెన్ రీసోర్స్ సెంటర్లు ఉన్నాయని మరియు వాటిని ఉపయోగించుకోవచ్చని ప్రచారం చేయడం జరుగుతుంది. అభయ ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలకు మరియు సమావేశాలకు ఈ కేంద్రాన్ని వేదికగా ఉపయోగించడం జరుగుతుంది.

- సమాచారం అందుకునే విషయంలో, న్యాయ సంబంధిత సలహాలు, సైకలాజికల్ కౌన్సిలింగ్, సాధారణ చర్చలకు / బహిరంగ చర్చలకు ఈ కేంద్రం అందుబాటులో వుంటుంది.

- అడ్వకసీ మేనేజరుతో మరియు ఓపెన్ రీసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్‌తో కలిపి, 'యాక్టివ్ హ్యూమెన్ రైట్స్ అడ్వకసీ'ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- ఈ కేంద్రాలు చుట్టు ప్రక్కల ఉన్న మండలాలకు సంబంధించిన సహాయ గ్రూపులు మరియు సంకీర్ణ గ్రూపులకు అందుబాటులో ఉండుటకు అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేయబడుతాయి. కడప జిల్లాలో ఈ సెంటర్లు మూడు మండలాల్లో ఏర్పరచడం జరిగింది. అవి కడప, ప్రొద్దటూరు మరియు రాజంపేట. అలాగే చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పీలేరు, తిరుపతిలలో ఓఆర్సీలు ఏర్పరచడం జరిగింది.

- ఈ కేంద్రాలు ఉ॥ 9.00 గం॥ల నుండి సా॥ 5.00 వరకు అందుబాటులో ఉంటాయి.

<u>సమావేశాలు</u>

- ఈ కేంద్రాల్లో ఒక పూట నాయకత్వ లక్షణాల గురించి మరొక పూట చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

- సభ్యుల మధ్య సామర్థ్యానికి పెంపొందించుటకు వర్క్‌షాప్‌లు నిర్వహించబడుతాయి.

- ఈ ప్రదేశంలో మూడునెలలకొకసారి సంకీర్ణ గ్రూపులు సమస్యల గురించి చర్చించుకునేందుకు కలవడం జరుగుతుంది.

- ఈ ప్రదేశం న్యాయవాదులు, పోలీసు, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు మీడియా చర్చించుకొనుటకు / సమావేశమవుటకు వేదికగా ఉపయోగపడుతుంది.

<u>కార్యక్రమాలు</u>

- ఈ ఓపెన్ రీసోర్స్ సెంటర్ల ద్వారా మహిళా మానవహక్కుల పరిరక్షకులు తమ గురించి తాము అర్ధంచేసుకొనుటకు మరియు వివాదముల గురించి చర్చించడం, వివిధ విషయాల్లో సత్సంబంధాలను మెరుగు పరచడం, వారి యొక్క విలువలను గుర్తించడం మరయు వారి హక్కుల కోసం నిలబడి అదే విధంగా ఇతరుల హక్కుల కోసం నిలబడడం.
- చుట్టు ప్రక్కల ఉన్న మండలాలకు ఐ.ఈ.సీ మెటీరియల్ పంచడంలో ఈ సెంటర్ ఒక కేంద్రంగా ఉంటుంది.

<u>ఈ ఓపెన్ రీసోర్స్ సెంటర్ నాలుగు ముఖ్యమైన పాత్రలతో కూడి ఉంటుంది.</u>

1. వ్యక్తిగత జ్ఞానాన్ని, దృక్పథాన్ని, నాయకత్వాన్ని మరియు సమాజంను బలపరచుటకు తగిన అవగాహన కల్పిస్తుంది.

2. ఈ సెంటరుకు వచ్చిన సమస్యలను అర్థం చేసుకొని బాహ్య ప్రపంచంలోనికి తీసుకెళ్ళడం కోసం సోషల్ మీడియాను లింక్ చేయడం జరుగుతుంది.

3. స్థానిక మరియు జాతీయ స్థాయిలో న్యాయం కోసం పోరాటంలో పునాది ఏర్పరచడం జరుగుతుంది. ఈ సమస్యల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆన్‌లైన్ గ్రూపులతో జతకట్టడం జరుగుతుంది. కీలక న్యాయవాద కేంద్రాలుగా ఈ ఓపెన్ రీసోర్స్ సెంటర్లు వుంటాయి. ఈ ఓపెన్ రీసోర్స్ సెంటర్లకు మానవ హక్కుల ఉల్లంఘనల గురించి సమాచారం అందుతుంది. కళాశాలల నుండి వాలంటీర్లతో పాటు ఓపెన్ రీసోర్స్ సెంటర్ ప్రతినిధులు ఫిర్యాదులను రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌లకు అందిస్తారు. వివిధ రకాలుగా అవగాహన పెంచడానికి మీడియా మరియు సోషల్ మీడియాలను ఉపయోగిస్తారు. అవగాహన పెంచడానికి వివిధ ప్రభుత్వ సంస్థలకు పిటిషన్లు దాఖలు చేస్తారు.

4. మానవ హక్కుల పరిరక్షకులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రథమ స్పందన కేంద్రాలుగా ఓపెన్ రీసోర్స్ సెంటర్లు ఉంటాయి.

# సురక్షిత గృహం (Safe House)

భారతదేశంలో గృహహింస, యాసిడ్ దాడులు, మానభంగాలు మరియు ఇతర హింసలకు గురి అవుతున్న మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోలేక తమకున్న సహజ హక్కులను కూడా కోల్పోతున్నారు. ముఖ్యంగా ఇలాంటి మహిళల హక్కుల కోసం పోరాడే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తోటి మహిళ కోసం, మహిళా పరిరక్షకులు ధైర్యంగా ముందుకు వచ్చినప్పుడు చట్ట ఆచరణలోని లోసుగుల వలన తమ హక్కులను సాధించుకోలేకపోతున్నారు.

'మనబిడ్డ' ప్రాజెక్టులో మండల కౌన్సిలర్లు గత 3 సం॥లుగా వరకట్న వేధింపులు, భ్రూణహత్యలు, శిశుమరణాల నిర్మూలనపై పని చేస్తున్నప్పుడు ఒక మహిళా హక్కుల పరిరక్షకురాలిగా వారు వారిపై మరియు వారి కుటుంబం పై దాడులు జరగడం, వారిని దూషించడం, వారిపై దుష్ప్రచారం లాంటి సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న పరిరక్షకులను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మహిళా హక్కుల పరిరక్షకులకు సమస్య వచ్చినప్పుడు ఆయా మండలాల్లో ఏర్పరచబడిన సంకీర్ణ గ్రూపులు వారి సహాయం కొరకు అందుబాటులో వుంటాయి. మరింత సహాయం కోసం సంకీర్ణ గ్రూపులు ఆ మహిళా పరిరక్షకురాలి సమస్యను 'ఓపెన్ రీసోర్స్ సెంటర్ (ఓఆర్సీ)' కు తరలించడం జరుగుతుంది. అక్కడ సమస్య చర్చించి, పరిష్కరించబడుతుంది. సమస్య మరింత జఠిలంగా ఉన్నప్పుడు భౌతికంగా, మానసికంగా బాధపడుతున్న ఆ మహిళా హక్కుల పరిరక్షకురాలిని కాపాడుటకు ఓఆర్సీ ద్వారా ఒక సురక్షితమైన ప్రదేశానికి తరలించడం జరుగుతుంది.

భౌతికంగా, మానసికంగా బాధపడుతున్న మహిళా పరిరక్షకుల కోసం కడప మరియు చిత్తూరు జిల్లాలలో సంబంధించి ఒక సురక్షిత గృహాన్ని జనాభా తక్కువగా ఉన్న ప్రదేశంలో ఏర్పాటు చేయడం జరిగింది.

**ఈ క్రింది వాటికి సురక్షిత గృహం అందుబాటులో వుంటుంది.**

1. భౌతిక రక్షణ కల్పించే ప్రదేశం

2. పరిరక్షకులు గాయపడినప్పుడు వారికి వైద్య, ఆరోగ్య సదుపాయం.

3. మానసికంగా ఇబ్బంది పడుతున్నప్పుడు కౌన్సిలర్ అందుబాటులో వుంటారు.

4. న్యాయవాదులచే న్యాయపరమైన సలహాలు ఇప్పించడం జరుగుతుంది.

5. జీవనోపాధి శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది.

6. సురక్షిత గృహంలో 5 మంది పరిరక్షకులకు భోజన మరియు ఇతర వసతులు కల్పించడం జరుగుతుంది.

7.సమస్య మరింత తీవ్రమైనప్పుడు పోలీసు సహాయం కూడా తీసుకోవడం జరుగుతుంది మరియు సురక్షిత గృహానికి 24 గంటలు కాపలా వుంటుంది.

# మన 30 కనీస మానవ హక్కులు

1. మానవులు అందరూ సమానులు, స్వతంత్రులు

2. ఎటువంటి విభేదము లేక ఈ హక్కులపై అందరికి అధికారము కలదు.

3. జీవిత రక్షణకు, స్వేచ్ఛకు, దేహరక్షణకు ప్రతి ఒక్కరికి హక్కు వుంది.

4. మనలను బానిసగా చేయుటకు మరియు మనము మరి ఒక్కరిని బానిసగా చేసుకొనుటకు ఎవరికి హక్కులేదు.

5. మనలను గాయపరచుటకుగానీ, అమానుషముగా శిక్షించుటకుగానీ ఎవరికీ హక్కులేదు.

6. మనకందరికి చట్టమును ఉపయోగించుటకు సమానమైన పక్కులు వున్నాయి.

7. చట్టం ముందు అందరూ సమానులే.

8. చట్టం నుంచి సహాయము కోరుటకు మనకందరికి సమాన హక్కులు కలవు.

9. సరియైన కారణము లేక ఖైదు చేయుటకు మరియు దేశ బహిష్కరణ చేయుటకు ఎవరికి హక్కులేదు.

10. మనకందరికి నిష్పక్షపాత న్యాయస్థానము ఎదుట న్యాయము, బహింగ విచారణ పొందుటకు సమాన హక్కు కలదు.

11. చట్టం ద్వారా దోషిగా నిర్ణయించబడనంత వరకు నిర్దోషిగా పరిగణింపబడుటకు హక్కులు కలవు.

12. మన అంతర్గత విషయములలో జోక్యం కలిగించుకొనుటకు మరియు మనపై దుష్ప్రచారము చేయుటకు ఎవరకీ హక్కులేదు.

13. మనదేశ హద్దు లోపల మనము స్వేచ్ఛగా నివసించుటకు మరియు సంచరించుటకు హక్కు కలదు.

14. మనదేశంలో మనకు రక్షణ లేని యెడల మనకు ఇతర దేశములో రక్షణాశ్రయము పొందుటకు హక్కు కలదు.

15. ప్రతి వ్యక్తికి ఒక రాష్ట్రీయతకు హక్కు కలదు.

16. యుక్త వయస్సు గల ప్రతి వ్యక్తికి తనకు నచ్చిన వ్యక్తితో వివాహము చేసుకొనుటకు, మరియు కుటుంబము స్థాపించుటకు, నచ్చని యెడల విడిపోవుటకు హక్కు కలదు.

17. స్వతంత్రముగా గానీ మరియు ఇతర వ్యక్తులతో చేరి గానీ ఆస్తి కలిగి యుండుటకు హక్కు కలదు. మన నుంచి ఇతరులకు మన అనుమతి లేకుండా మన ఆస్తిని తీసుకొనుటకు హక్కు లేదు.

18. ప్రతి వ్యక్తికి భావస్వతంత్రము మరియు మత స్వాతంత్ర హక్కు కలదు.

19. ప్రతి వ్యక్తికి తన అభిప్రాయము మరియు తమ భావములు తెలియపరుచుటకు హక్కు కలదు.

20. ప్రతి వ్యక్తికి తమ స్నేహితులను కలుసుకొనుటకు మరియు తమ సమస్యల కొరకు శాంతియుతముగా సమావేశము అగుటకు హక్కు కలదు.

21. ప్రతి వ్యక్తికి స్వయముగా గానీ, స్వేచ్ఛగా ఎన్నుకోబడిన ప్రతినిథుల ద్వారా గానీ తన దేశ పరిపాలన యందు భాగస్వాములు అగుటకు హక్కు కలదు.

22. సంఘము నందలి సభ్యులుగా ప్రతి వ్యక్తికి సామాజిక రక్షణకు హక్కు కలదు. ప్రతి వ్యక్తికి గృహ, వైద్య, విద్య, ఆర్థిక హక్కు కలదు.

23. ప్రతి వ్యక్తికి ఒక వృత్తి అవలంభించి తనకి సమాన వేతనము విభేద రహితముగా పొందుటకు హక్కు కలదు.

24. ప్రతి వ్యక్తి వేతన సహితమగు సెలవు దినములు మరియు విశ్రాంతి, విరామ సమయము పొందుటకు హక్కు కలదు.

25. ప్రతి వ్యక్తి మంచి జీవనశైలి అవలంభించుటకు హక్కు కలదు. తల్లి, బిడ్డలు, వృద్ధులు దివ్యాంగులు మరియు నిరుద్యోగులకు సామాజిక పరిరక్షణ హక్కు కలదు.

26. ప్రతి విద్యార్థికి విద్య హక్కు కలదు. ప్రాథమిక విద్య శుల్కరహితమై ఉండవలను. తమ పిల్లలకు ఎటువంటి విద్య అవసరమో తల్లిదండ్రులకు కల్పించుటకు హక్కు కలదు.

27. సామాజిక సాంస్కృతిక జీవనము నందు స్వేచ్ఛగా పాల్గొనుటకు తమ కృషి వల్ల ఉత్పన్నమైన శాస్త్ర, సారస్వతిక కళా రచనలచే సిద్ధించిన నైతిక, ఆర్థిక, లాభాలను రక్షించుకొనుటకు ప్రతి వ్యక్తికి హక్కు కలదు.


28. ఈ ప్రకటన యందు పొందు పరచబడిన హక్కులు సంపూర్ణముగా సిద్ధింపగల ఒక సాంఘీక అంతరాష్ట్రీయ వ్యవస్థకు ప్రతి వ్యక్తికి హక్కు కలదు.

29. ప్రతి వ్యకి ఇతరుల పట్ల బాధ్యత కలిగి వారి హక్కులు మరియు స్వతంత్రమును రక్షించవలయును.

30. ఈ ప్రకటన మనకు ఇచ్చిన హక్కులు మరియు స్వాతంత్రముగా ఎవరు తిరస్కరించలేరు.

*⋆ ఇది మాచే సామాన్య ప్రజల అవగాహన కొరకు అనువాదించబడిన పత్రము. మానవ హక్కులపై పూర్తి వివరణకు ఐక్యరాజ్యసమితి యొక్క వెబ్‌సైట్‌ని సందర్శించగలరు.*

# కార్యక్రమ రేఖాచిత్రము




.

# ABHAYA

women / Human Rights Defenders

# INDEX

| Content | Page No. |
|---|---|
| Abhaya Project Diagram | 1 |
| Coalition Groups | 3 |
| Support Groups | 4 |
| College Support Groups | 5 |
| Lobbying and Advocacy | 6 |
| Open Resource Center (ORC) | 7 |
| Safe House | 9 |
| Flow Chart | 11 |
| Our 30 basic Human Rights | 12 |

**Coalitions**
**the first Port of Call for w/HRDs in need**

To bring w/HRDs together and create capacity for action through networks, best practice sharing and structured problem resolution, raising issues to relevant government departments and engage with the communities at a micro-level.

**Support groups**

Support groups of w/HRDs at each of the mandals, in Kadapa and Chittoor with the involvement of government officials at mandal level, frontline professionals, legal and media support to identify and stop human rights violations.

**Coordination Committee**

Coordination Committee of w/HRDs to coordinate with law enforcement, judiciary to facilitate better implementation of laws. The Coordination Committee will use the process map created by law students to give guidance to w/HRDs and will coordinate and liaise with various government departments to ensure better implementation of laws and provide remedy for w/HRDs.

**Safe**

Safe house is a physical secure place that offers medical support, psychologi
all defenders of human rights to take a bold stance and in turn promote the
for the brave w/HRDs.

### Advocacy Groups,

Advocacy Groups, with law students to identify & fill gaps in implementation of laws. The Advocacy groups will interact with w/HRDs, law enforcement officials, district administrative officials, specialized cells created by the Government for protection of women and children, judiciary and other stakeholders and conduct a detailed study to understand the ground realities that exist with respect to laws relating to women. These groups will be guided by legal counsellor of repute to create a process map on implementation of laws.

MMISSION

AYA

Rights Defenders

WINS

### Open Resource Centres

Open Resource Centres ( ORC) – Discrimination free zone, a base for advocacy at local and national level via knowledge sharing, physically and through web, for information gathering, psychological counselling, open debate and discussion on human rights advocacy & a network of w/HRD coalitions.

### College Students Coalition

College Students Coalition - the future w/HRDs. 'I Am a Feminist' sensitisation campaign among 480 College Students will encourage them to visit ORCs and become a part of the social media groups that are created on Facebook and Twitter. They will be provided the knowledge to act through booklets on w/HRD protection and App.

### house

cal support & legal support with an in-house lawyer. It will thus empower
ir cause further. Thus assurance of support becomes a form of insurance

# Coalition Groups

A coalition in "ABHAYA" project funded by the European union is a group of individuals and NGOs who work for a common cause i.e defending the Human Rights of other individuals. A well organized coalition has more power and can exert more influence than an organization or an individual operating alone. The advantages in building a strong coalition and working within it are strength in numbers, effective community voice and increased access to resources.

Altogether in Kadapa and Chittor districts, where the Abhaya project is proposed to be implemented 117 coalition groups (51 mandals in Kadapa and 66 mandals in Chittor) will be created. The coalition groups consists of the following members.

1. ASHA
2. ANM
3. AWW
4. Head Master of the School
5. Self Help Group Members
6. LTP/EMP Participants from Mana Bidda project
7. Mana Bidda counselors
8. Female Police Volunteers
9. Reporters
10. Religious/Community leaders
11. Student Union leaders
12. Lawyers
13. Good speakers (Male and Female)

- Every month coalition meetings will be held in each of the mandals. In case of emergency any member can call for an emergency meeting. The proceedings of the meeting will be noted and maintained by the counselor. The coalition group meeting will have

one visiting member from one of the government departments MRO/MDO or CI.

- Once every quarter a larger group of these coalitions (6 coalitions) will be meeting so that their knowledge and skills are shared and disseminated. One of these meeting will be held in any of the ORCs and a minimum of 20 attendees is required for this meeting (3 to 4 from each coalition group)
- Coalition will be the first port of call for the w/HRDs. As the group will be equipped with the necessary skills imparted to them through the workshops conducted in the ORCs, they will have capacities to resolve most of the issues. In case where additional support is needed the case will be referred to the support groups through ORCs.
- The members of the coalition group will be supplied with booklets on HRD support and detailed flow charts and easy to follow instructions detailed out for each case.

# Support Groups

The coalition groups formed in each mandal is no longer alone since already support groups are existing to support these coalition groups. The Support Groups are bolstered by adding a few more members into the existing support group, so that the w/HRDs can gain courage to tackle tough problems that might approach them and which cannot be resolved by the w/HRDs alone or through coalition group.

**Support Group Members**

1. Mandal Revenue Officer
2. Mandal Development Officer
3. Mandal Education Officer
4. Velugu APM
5. Executive Officer
6. Medical Officer
7. S.I. / C.I

8. Reporter
9. Religious Leader
10. Manabidda Participants (Leadership & Employability)
11. Influential Person
12. Agriculture Officer
13. Administrative Officer (Housing)

**Meetings**

- All the support group members will be invited monthly once for a meeting with in their mandal.
- The members from this support group will be invited for the coalition monthly meeting.
- The minutes of the meeting will be documented by the counselor.
- The support group members will be invited to the Open Resource Center (ORC) for their meetings and trainings.

**Activities**

- The issues identified / discussed by the coalition group if not resolved at their level, will be taken up by the support group members during the monthly support group meeting.
- Since most of the support group members are Govt. officials, solving an issue will be more authentic.

# College Support Groups

The present society consists of a huge percentage of youngsters below the age of 21 years who are pursuing various courses in colleges and universities. It is of utmost importance to create awareness amongst this group about the women Human Rights. By creating such awareness we can hope to change the attitude of the society towards the woman Human Rights. These youngsters are also tech savvy and comfortable in using the smart phones and internet and are quite active on the social media. The ABHAYA project

(w/HRD Project) aims to create college coalition/support groups whose main function will be to identify and resolve W/HR violations.

**To achieve this following activities are planned**

1. Sensitize the students in 480 colleges across Kadapa and Chittor districts by holding 2 hour sensitization meeting.
2. Enroll 25 volunteers in each college.
3. Conduct seminars on Human Rights by inviting external speakers.
4. Impart knowledge on Acts through booklets on w/HRD and impart training on using this booklet
5. Impart training on App created for w/HRD
6. Involve Students Union leaders to spread message of w/HRD amongst the students.
7. Undertake innovative campaigns and using media for its wide spread coverage.
8. Create WhatsApp, Face Book, Twitter and Pintrest accounts and provide On Line support to these youth groups.
9. Plan a visit to Open Resource centres to interact with wider world and become part of the social media groups.
10. Distribute booklets on w/HRD support detailing action for various kinds of cases.
11. Form coalition groups in each college with necessary skills to tackle issues faced by w/HRDs.
12. Train students in capturing changes in attitude through pre and post interventional questionnaire about attitudes and behavioral intentions on matters concerning treatment of w/HRDs.

# Lobbying and Advocacy

In spite of protection offered by the law, the women in India continue to be marginalized and occupy a devalued position in the society. This is due to the existing loop holes in the law which is slowly being removed through

the efforts of several NGOs and activists. Many of the women accept it as an everyday affair. To improve the situation we need to understand the existing legal policy frame work and identify the gaps. This will be done by mobilizing law students. This will also create empathy amongst the future generation lawyers who will understand the social realities of w/HRDs.

**Activities:**

1. Two advocacy groups will be formed in each district (Kadapa and Chittor). These groups will have 4 law students in each.
2. Creation of a process map on implementation of laws by the advocacy group with the support of Legal Counselor.
3. Creation of a network of legal professionals and enforcement officials.
4. Conducting annual open forum meetings in the ORCs with the participation of members of law enforcement agencies and other government departments.
5. Providing ample media coverage to the above meetings.
6. Circulation of process map to w/HRDs, support Groups and NGOs.
7. Generate a mission statement from the learnings gained from open forum meetings, publish and circulate the statement.
8. Create a 4 member coordination committee of w/HRDs which uses the process map and give guidance to other w/HRDs.
9. Conduct 2 day capacity building workshops for Project coordinator, Advocacy officer, ORC heads twice every year.
10. Creation of awareness through newspapers and social media campaigns about the process map in local, national and international newspapers and through social media campaigns.

# Open Resource Center (ORC)

An Open Resource Centre is a physical space created for the safety and to support a w/HRD. This space is one in which the w/HRD can seek comfort, guidance and will be encouraged. This is the space which equips the w/

HRDs to understand themselves, address cross-border relationships, standup for their rights as well as those of the larger community. This acts as a space for the coalitions to meet and discuss issues.

- Open resource centre will be created in a space of at least a 1000 sqft. Each Open Resource Center will have 04 computers with internet facility to have constant connection with the external world.
- These open resource centres will be advertised to colleges and to coalitions so that they know that they exist and can be used. This centre will act as the venue for all the trainings and will be knowledge centres.
- Open resource centres will be available for information gathering, psychological counseling, and open debate and discussions.
- An active "human rights advocacy" will be created with the ORC coordinators and with the Advocacy Manager.
- These centres will be located in Kadapa, Proddatur, Rajampeta towns of Kadapa district and Tirupati, Pileru and Chittoor towns of Chittor districts which are accessible and will be at a central location for the surrounding Mandals from where our support groups and the coalition groups can reach by local transportation.
- These centres will remain open from 09 am to 05 pm.

**Meetings:**

- Half a day on Leadership and half a day on legal trainings will be conducted.
- Workshops on capacity building will be conducted.
- It will be a meeting space for coalitions to meet and discuss issues quarterly once.
- Open forum meetings will be conducted with Judiciary, police, Dept of women and Child Welfare and Media.

**Activities:**

Through Open Resource Center the w/HRDS understand themselves, address conflicts, building relationships with different areas, clarify their values and stand up for their rights as well as for the others. This center will be located centrally for distributing the IEC Material to the surrounding Mandals.

The Open Resource Centre will have four main roles

- Provide spaces to strengthen individual knowledge and attitudes, solidify leadership and enable social action.
- Create media and social media linkages to get the world around to understand the issues and challenge and change the norms
- Create base for advocacy at a local and a national level. We will also tap into online groups specifically created for these issues. The key advocacy centres are the open resource centres. The ORCs will be the point where information on human rights violations in the region will get collated. The ORC co-ordinator along with the volunteers from colleges will enable the complaints to State Human Rights Commissions. They will use various forms of awareness building including media and social media. They will also use petitions to various government agencies to raise awareness.
- Be the first response centres for HRDs in trouble.

# Safe House

In India most of the women who are facing domestic violence, acid attacks, rape and other violence do not have courage. More over the situation of the women who are fighting / standing for other women rights is worse. Even though the women come forward to protect other women's rights due to the loop holes in the law they unable to utilize their basic rights.

In ManaBidda project our counselors, who were also w/HRDs, faced illegal raids on their homes, threat to their privacy, false propaganda, black mail, ostracism and hate speech when they tried to stop female feticide, domestic violence, dowry harassment and trafficking.


Whenever a violation of Human Rights against women and a threat to the defenders is noticed it is reported in the coalition groups functioning in the mandals. For more support the w/HRD issue is transferred to ORC. Their the problem is discussed and solved in Open Resource center. However, in certain cases, the problem may become larger and unmanageable where the w/HRD may face physical violence endorsed by local leadership. In such case the w/HRD need to be moved to a safe place where these w/HRDs can retreat into as a last resort.

One safe house will be provided and shared by Kadapa and Chittor districts in people populated area.

The safe house will be provided with

1. Physical secure place to live in.
2. Hospital access and medical help in case of injury.
3. Psychological support via a counselor.
4. Legal support by in house lawyers.
5. Livelihood training in case the w/HRD loses livelihood.
6. The safe house will have ability to house 5 persons with food and other facilities.
7. Police protection will be provided if the case demands and the safe house is provided with 24x7 security.

# Flow Chart


Victim
Defender
Coalition
Open Resource Center
Support Group
Open Resource Center
Safe House

# Our 30 basic Human Rights

**The Universal Declaration of Human Rights:**

**1. We are all free and equal**. We are all born free. We all have our own thoughts and ideas. We should all be treated in the same way.

**2. Don't discriminate**. These rights belong to everybody, whatever our differences.

**3. The right to life.** We all have the right to life, and to live in freedom and safety.

**4. No slavery – past and present**. Nobody has any right to make us a slave. We cannot make anyone our slave.

**5. No Torture**. Nobody has any right to hurt us or to torture us.

**6. We all have the same right to use the law**. I am a person just like you!

**7. We are all protected by the law**. The law is the same for everyone. It must treat us all fairly.

**8. Fair treatment by fair courts.** We can all ask for the law to help us when we are not treated fairly.

**9. No unfair detainment**. Nobody has the right to put us in prison without a good reason and keep us there, or to send us away from our country.

**10. The right to trial**. If we are put on trial this should be in public. The people who try us should not let anyone tell them what to do.

**11. Innocent until proven guilty**. Nobody should be blamed for doing something until it is proven. When people say we did a bad thing we have the right to show it is not true.

**12. The right to privacy**. Nobody should try to harm our good name. Nobody has the right to come into our home, open our letters or bother us or our family without a good reason.

**13. Freedom to move**. We all have the right to go where we want in our own country and to travel as we wish.

**14. The right to asylum**. If we are frightened of being badly treated in our own country, we all have the right to run away to another country to be safe.

**15. The right to a nationality**. We all have the right to belong to a country.

**16. Marriage and family**. Every grown-up has the right to marry and have a family if they want to. Men and women have the same rights when they are married, and when they are separated.

**17. Your own things**. Everyone has the right to own things or share them. Nobody should take our things from us without a good reason.

**18. Freedom of thought**. We all have the right to believe in what we want to believe, to have a religion, or to change it if we want.

**19. Free to say what you want**. We all have the right to make up our own minds, to think what we like, to say what we think, and to share our ideas with other people.

**20. Meet where you like**. We all have the right to meet our friends and to work together in peace to defend our rights. Nobody can make us join a group if we don't want to.

**21. The right to democracy**. We all have the right to take part in the government of our country. Every grown-up should be allowed to choose their own leaders.

**22. The right to social security**. We all have the right to affordable housing, medicine, education, and child care, enough money to live on and medical help if we are ill or old.

**23. Workers' rights**. Every grown-up has the right to do a job, to a fair wage for their work, and to join a trade union.

**24. The right to play**. We all have the right to rest from work and to relax.

**25. A bed and some food**. We all have the right to a good life. Mothers and children, people who are old, unemployed or disabled, and all people have the right to be cared for.

**26. The right to education**. Education is a right. Primary school should be free. We should learn about the United Nations and how to get on with others. Our parents can choose what we learn.

**27. Culture and copyright**. Copyright is a special law that protects one's own artistic creations and writings; others cannot make copies without permission. We all have the right to our own way of life and to enjoy the good things that "art," science and learning bring.

**28. A free and fair world**. There must be proper order so we can all enjoy rights and freedoms in our own country and all over the world.

**29. Our responsibilities**. We have a duty to other people, and we should protect their rights and freedoms.

**30. Nobody can take away these rights and freedoms from us.**

** List provided by Youth For Human Rights International, adapted and simplified from the 1948 Universal Declaration of Human Rights*

*Here is a link to the original: http://www.un.org/en/documents/udhr/*

## ప్రతిజ్ఞ

మహిళా హక్కులు మరియు మహిళా / మానవ హక్కుల పరిరక్షకుల సంరక్షణ కొరకు అభయ కార్యక్రమంలో నేను కూడా పాల్గొని, మహిళా సమాన హక్కుల కొరకు, మహిళా సాధికారత కొరకు అభయ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతానని, కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## అత్యవసర ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| ఆంబులెన్సు | 108 |
| పోలీసు | 100 |
| అగ్నిమాపక కేంద్రం | 101 |
| మహిళా సహాయం కొరకు | 181 |
| ఆరోగ్యశ్రీ | 104 |
| చైల్డ్ హెల్ప్‌లైన్ | 1098 |
| స్త్రీ మరియు పిల్లల రక్షణ కొరకు | 1091 |
| క్రైమ్ స్టాపర్ | 1090 |
| ఓటు కొరకు నమోదు | 1950 |
| సమస్య పరిష్కారం కొరకు | 1100 |

టోల్ ఫ్రీ నెంబర్